# చదువు - పెళ్ళి!

రచన :
శ్రీ వి. యస్. పి. చెరువు.

నేను, మూర్తి ప్రాణ స్నేహితులము. అతను, నేను కలిసి 'బి. ఏ. లో చదువు కొన్నాము: అట్లాగే 'యం. ఏ. లో కూడా కలిసి చదువుకొంటున్నాము, కాని ఇక్కడ యం. ఏ. లో అతను ఒక గ్రూపు నేను ఒక గ్రూపు, అయినా ఈద్దరం వొకే చోట యుండటం, ఈద్దరం కలిసి తిరగటం, ఒక చోట భోజనం అన్ని పనులు ఇద్దరం కలిసె చేసెవాళ్ళం.

కాని ఇట్లా కలిసి తిరిగిన అతనికి నాకు చాలా అభిప్రాయ భేధాలు ఉన్నాయి. అతను పెళ్ళి చేసుకున్నా చదువు సాగుతుంది అని అంటే నేను కాదంటాను. అతను చాలావరకు అవకాశవాది, స్నేహితుల్ని అతని అవసరమునకు వాడుకొని, "అవసరం, తీరిన తర్వాత అల్లుడు...అన్నసామెత" అతనిది. కాని నేను స్నేహితుడుని ఎప్పుడూ స్నేహితుడి గానె చూసె స్వభావము నాది.

ముఖ్యంగా ఒక రోజు మా వాదన పెళ్ళి-చదువు మీదకి వచ్చింది. అక్కడ కొంచెం గట్టిగానె మాట్లాడుకొన్నాము. నేను అతని యొక్క ఉదాహరణ తీసుకొని అతనితో వాదించాను, అతను అట్లా కాదు పెళ్ళి చేసు కుంటె మనిషికియొక పెద్ద మనిషి భాధ్యతలు వస్తాయి, అలాగె పెళ్ళి అయిన ఆడవాళ్ళకి, సమాజంలో యొక గుర్తింపు యున్నది, మనము ఆమెను ఒక రకమైన భావంతో చూస్తాము కాని ఆమెను, దుర్బుద్ధితో చూడం" అని వాదించుతాడు, కాని "యెట్లా చూసినా ఆ కాసెపేగాని, తర్వాత దాని గురించి పట్టించుకోము" అని నేను అంటాను. కొందరు వారి గురించి చదువులు నాశనము చేసుకునేవారు లేకపోలేదు.

"వివాహం విద్యానాశాయాం" అనేది ఒక సామెత.

నాతో రోజూ వాదించిన సూక్తె అతనికి చాలా నష్టం కలిగించింది. మూర్తి ఐ.ఏ.ఎస్. కి ఫీజు కట్టేడు, శెలవలకి వెళ్ళకమునుపె, నేను కట్టేను. ఇద్దరం సెలవుకి ఇంటివద్దకూడా హాయిగా గడిపి తిరిగివచ్చాము. కాని నేను అతనిలో యేదో వెలితి "అప్పుడే శెలవలు అయిపోయాయి అనే ధ్యాస" ,నేను పసి కట్టినాను. కాని నేను నా పరీక్షలు గురించి చదువుటలో నిమగ్నమయిపోయాను. అతను రాత్రి రెండు మూడు గంటలు కూర్చుండి చదువుతూనే యుండేవాడు, కాని నేను 12 గంటలకల్లా పడుకొని ఉదయము 6 గంటలకి లేచేవాడిని. అతను నిమ్మదిగా 8 గంటలకి గాని లేవడు.

ఒక రోజు నాకు అనుమానము వచ్చి అసలు ఇతను చదువుతున్నాడా లేక ఏమైనా చేస్తున్నాడా అని చూచేసరికి, ఒక వుత్తరము కనిపించింది. అందులో "ప్రియమైన భార్యకి నీయొక్క భర్త వ్రాయునది అని మొదలుపెట్టి మొత్తం ఈరోజు క్రిందటి రోజు జరిగిన కబుర్లు, సినిమా కబుర్లు అవీ, ఇవి అన్ని వ్రాసి మొత్తం రెండు పేజీలు చేసి చివరన వెంటనె వుత్తరము వ్రాయగలవు, మూర్తి" అని ముగించాడు.

నాకు మొదట్లో ఆశ్చర్యము వేసింది కాని, ఇలా వారానికి రెండు మూడు సార్లు వ్రాస్తుంటే అలవాటు అయిపోయింది. ఇట్లు మూడు రోజులు చదువు ఖాళీ.

ఇక ఉదయము పూట "పోస్టుమాను" కొరకు యెదురుచూస్తు కూర్చుంటాడు ; ఎంత టయము వేస్టు అయినా సరె ; అతని పెళ్ళాం వ్రాసె వుత్తరము నేను ఎక్కడ తీసుకోంటానో అని. మిగిలిన రోజులలో నాతో "ప్రసాద్ యెప్పుడు పరిక్షలు అయిపోతాయి, ఇంకా 30 రోజులకి. ఇవాళ ఒక రోజు తిరిగితె 29 రోజులుకి మన పీడ విరగడ అయిపోతుంది, అప్పుడు హాయిగా జీవితం అనుభవింపవచ్చు" అని అంటాడు. నాకు అతని మాటలు వినాలంటే తల నొప్పి, ఎప్పుడూ ఇంటి సంగతే కాని చదువు సంగతి చెప్పడు.

నేను పరిక్షలు దగ్గర అవుతుండుటచే బాగా కష్టపడి చదువుతుంటే, అతను పెళ్ళాం గురించి, పరిక్షలు అయిపోగానే ఏమి చేయాల అని ఆలోచించుతు రోజులు గడిపేవాడు.

పరిక్షల రోజు రానే వచ్చింది, ఎక్కడ చూసినా, ఎవరు కలిసినా అది చదివావా, అంటే ఇది చదివావా అని, కొందరువాళ్ళు చదివినవి తప్పకుండా వస్తాయి అని, కొందరు చెప్పి వారిని భయపెట్టారు. ఎట్లాగయినా మొదటి పరిక్ష వ్రాసామనిపించాము. నా మటుకు నేను చాలా బాగా వ్రాసాను. అతను బాగానే వ్రాసాడట. అలాగే మూడు పరీక్షలు పూర్తి అయినాయి. నా ఫ్రెండు, ఒక పేపరు సరిగా వ్రాయలేదట. అందులో ఇంటిధ్యాస ఎక్కువై మిగిలిన పరిక్షలు వ్రాయకుండా నాదగ్గిర అప్పు తీసుకొని టిక్కెట్టు కొనుక్కొని వెళ్ళిపోయాడు. పరిక్ష సంగతి అంటే పరిక్షలు, ఇప్పుడు కాకపోతే తర్వాత వ్రాయవచ్చు, జీవితం ముందు అనుభవించాలి అని నాకు శాస్త్రం నేర్పించి వెళ్ళాడు. నేను పట్టుదలతో మిగిలిన పరిక్షలు అందరికంటే బాగా వ్రాసి రిజల్టుకొరకు ఎదురుచూస్తున్నాను, అతను ఇంతవరకు రాలేదు. అతను అతని భార్యతో హాయిగా చలికాలము గడిపి ఎండా కాలం వచ్చేదన్నట్లుగా వుత్తరం వ్రాసాడు. అందుకే అన్నారు.

"వివాహం విద్య నాశాయాం" అనే సూక్తి నూరుపాళ్ళు కరెక్టు అని నాకు అనిపిం పించి.

